

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
No: KNL/3`78(D)/2026`2028

కూటమితోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 211 పేజీలు - 08 వెల - 05/- మంగళవారం 28-07-2026

# రైతులు, విద్యార్థుల సంక్షేమంపై సీఎం ఫోకస్

- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి.
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు మార్గదర్శనం.
- ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు ఉండాలి.
- విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.






అమరావతి, జూలై 27: రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. ఈ ఏడాది పొడవునా ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో ఇప్పటికే తీసుకుంటున్న చర్యలతో పాటు రైతుల్లో మరింత చైతన్యం కల్పించాలని సీఎం పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో కలిగే పరిణామాలను రైతులకు వివరించడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుకు వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఇందుకోసం ప్రచార కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. ఏ ప్రాంతంలో ఏ పంట సాగు చేయడం అనుకూలమో రైతులకు వివరించి, పంటల బీమా కార్యాచరణ ప్రణాళికను..

మిగతా 2లో

## ఢిల్లీలో సీఎం రేవంత్, కేసీ వేణుగోపాల్

# కీలక భేటీ

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలపై ఏఐసీసీ సమావేశం

- హాజరైన సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- రాష్ట్రంలో పార్టీ బలోపేతం, పార్టీ నిర్మాణం,
- సంస్థాగత అంశాలపై సమాలోచనలు ?తెలంగాణలో చేపడుతున్న కార్యక్రమాలపై అధిష్ఠానానికి వివరణ
- పలు అంశాలపై నివేదిక అందజేసిన? పీసీసీ అధ్యక్షుడు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధిష్ఠానం నిర్దేశించిన ఆరుపాయింట్ల ఫార్ములాపై తెలంగాణకు చెందిన నాయకులతో ఏఐసీసీ చర్చించింది. ఈ మేరకు ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు..



- పదేపదే కోర్టు ధిక్కరణకు పాల్పడటంతో రంగనాథ్ క్షమాపణను తిరస్కరించిన హైకోర్టు
- ఇది ప్రభుత్వ నిరంకుశ పోకడలకు నిదర్శనమన్న కవిత
- పేదలకు, ధనికులకు వేర్వేరు న్యాయాలు ఉండకూడదన్న కవిత

హైడ్రా కమిషనర్‌గా కొనసాగుతున్న ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను ఆ పదవి నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన

2

## జంతర్ మంతర్ నిరసనలో 2,873 మంది నేరస్థులు..

- జంతర్ మంతర్ విద్యార్థుల నిరసనలో నేరస్థుల కలకలం
- వేల మంది నేర చరిత్ర గల వ్యక్తులు ఉన్నట్టు గుర్తింపు
- ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా వివరాలు సేకరించిన పోలీసులు
- వీరిలో 989 మందిపై హత్యజబ్రీ
- అత్యాచారం వంటి తీవ్రమైన కేసులు
- అల్లర్లు సృష్టించేందుకు పంపారా అనే కోణంలో



దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిర్వహించిన నిరసనలో భారీ సంఖ్యలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు ఉన్నట్టు ఢిల్లీ పోలీసులు గుర్తించారు. జులై 20 నుంచి 25 మధ్య జరిగిన ఈ ఆందోళనల్లో

## డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో బహిరంగ

# చర్చకు నేను సిద్ధం!

- వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్, భూకుంభకోణాలపైనా చర్చిద్దామని లోకేశ్ సవాల్
- జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' జబ్బు ఉందని ఎద్దేవా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయమే లక్ష్యమన్న లోకేశ్
- కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేడర్‌కు పిలుపు



2

డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆ పార్టీ అధినేత జగన్‌కు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. డీఎస్సీ అంశంపై జగన్‌తో బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే చర్చకు రావాలని ఆయన అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేశ్, జగన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు నేను సిద్ధం. ఈ చర్చ కేవలం డీఎస్సీకే పరిమితం కాదు.

## ఇరాన్ నౌకపై

# ఉక్రెయిన్ దాడి..

- దేశ భద్రతను కాపాడుకోవడానికి ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోమన్న ఇరాన్
- ఉక్రెయిన్ వైఖరిని ఐరోపా దేశాలు అడ్డుకోవాలని డిమాండ్
- రాబోయే రోజుల్లో ఉక్రెయిన్ కు తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరిక



2

కాస్పియన్ సముద్రంలో ప్రయాణిస్తున్న తమ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ బలగాలు జరిపిన దాడిలో ఒక నావికుడు

## సింగరేణిని కేసీఆర్

# దారుణంగా మోసం చేశారు



- సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అన్న కిషన్ రెడ్డి
- నాలుగు రాష్ట్రాలతో పాటు ఎన్టీపీసీకి బొగ్గు సరఫరా చేస్తోందని వెల్లడి
- కేసీఆర్ పాలనలో సింగరేణిని రాజకీయ వేదికగా మార్చేశారని మండిపాటు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి సంస్థను తీవ్రంగా మోసం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని, తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు ఎన్టీపీసీకి ఇది బొగ్గును సరఫరా చేస్తోందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన స్వార్థ రాజకీయాల కోసం సింగరేణిని వాడుకుని, దానికి తీవ్ర ఆర్థిక నష్టాన్ని చేకూర్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ సంస్థలో 49 శాతం వాటా, తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉందన్న ఆయన... కేసీఆర్ పాలనలో సింగరేణిని ఒక రాజకీయ వేదికగా మార్చేసి, దాని ఆదాయానికి కోలుకోలేని గండి కొట్టారని విమర్శించారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధిని

మిగతాది 2లో

# సీఎం విజయ్ సర్కార్‌కు ఎదురుదెబ్బ.. కరూర్ బాధితుల నియామకాలు రద్దు



2

తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చే జీవోను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు

- ఈ నియామకాలు రాజ్యాంగంలోని సమానత్వ, సమాన అవకాశాల హక్కులకు విరుద్ధమని వ్యాఖ్య
- ప్రభుత్వ ఉద్యోగాలను విషాదాలకు పరిహారంగా ఇవ్వలేమన్న కోర్టు

కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది.

## 'ఈ20' పోస్టులపై గడ్కరీ ఆగ్రహం.. హైకోర్టులో దావాకు సిద్ధం



2

- 'ఈ20' సోషల్ మీడియా పోస్టులపై హైకోర్టుకు వెళ్లిన గడ్కరీ
- 'ఈ20'తో గడ్కరీ కుటుంబానికి లాభమంటూ ప్రచారం
- మెటా సహా పలువురిపై సివిల్ సూట్‌కు అనుమతి
- డీప్‌ఫేక్, తప్పుడు ప్రచారంపై అభ్యంతరం
- ఇదే అంశంపై నాగ్‌పూర్‌లో ఇప్పటికే ఎఫ్ఐఆర్

తన పేరును ఈ20 ఇథనాల్ కార్యక్రమంతో ముడిపెడుతూ సోషల్ మీడియాలో ప్రచారమైన పోస్టులు,

# 'ఈ20' పోస్టులపై గడ్కరీ ఆగ్రహం.. హైకోర్టులో దావాకు సిద్ధం




తన పేరును ఈ20 ఇథనాల్ కార్యక్రమంతో ముడిపెడుతూ సోషల్ మీడియాలో ప్రచారమైన పోస్టులు, డీప్‌ఫేక్ వీడియోలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ న్యాయపోరాటానికి దిగారు. తనతో పాటు కుటుంబ సభ్యులు ఈ20 విధానం వల్ల లబ్ధి పొందినట్లు తప్పుడు ప్రచారం చేశారని ఆరోపిస్తూ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై మెటాతో పాటు ఇతర సోషల్ మీడియా వేదికలు, గుర్తుతెలియని వ్యక్తులపై సివిల్ దావా వేయడానికి హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ20 ఇథనాల్ కార్యక్రమం వల్ల తన కుటుంబం లాభపడిందంటూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వాస్తవానికి ఇథనాల్ మిశ్రమ ఇంధన విధానాన్ని కేంద్ర పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వ శాఖ అమలు చేస్తోందని వివరించారు. ఈ పోస్టులు, డీప్‌ఫేక్ కంటెంట్ ముంబయిలో కూడా అందుబాటులో ఉండటంతో బాంబే హైకోర్టుకు ఈ కేసును విచారించే అధికారం ఉందని గడ్కరీ తరఫు న్యాయవాది వాదించారు. ఈ వాదనలు విన్న జస్టిస్ అభయ్ అహూజా.. సివిల్ సూట్ దాఖలు చేసేందుకు అనుమతి మంజూరు చేశారు. ఈ పరిణామానికి రెండు వారాల ముందు నాగ్‌పూర్‌లోనూ ఇదే అంశంపై కేసు నమోదైంది. ఈ20 కార్యక్రమానికి సంబంధించి కేంద్ర మంత్రిపై తప్పుడు సమాచారం ప్రచారం చేశారనే ఆరోపణలతో నలుగురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వారిలో యూట్యూబర్, రాజకీయ నాయకుడు మనీష్ కశ్యప్‌తో పాటు 'దేశీ బాయ్స్' పేరుతో ఉన్న ఇన్‌స్టాగ్రామ్ ఖాతా, హర్షిత్ రాఠీ పేర్లు ఉన్నాయి. ఈ20 ఇంధన విధానంపై దేశవ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది. 20 శాతం ఇథనాల్, 80 శాతం పెట్రోల్‌తో కూడిన ఈ ఇంధనం అనుకూల వాహనాలకు సురక్షితమేనని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అయితే పాత వాహనాల పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉందంటూ కొందరు వాహనదారులు, ఆటోమొబైల్ నిపుణులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్, కేసీ వేణుగోపాల్ కీలక భేటీ

ఫార్ములాపై తెలంగాణకు చెందిన నాయకులతో ఏఐసీసీ చర్చించింది. ఈ మేరకు ఏఐసీసీ సంస్థాగత



ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌లు సమావేశం అయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీ-ప్రభుత్వం మధ్య సమన్వయం, ఎస్ఐఆర్ అమలు తీరు వంటి కీలక అంశాలపై దిల్లీలో సమీక్ష నిర్వహించారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చ తెలంగాణ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ సంస్థాగత నిర్మాణం, పార్టీ కార్యక్రమాలు, పార్టీ బలోపేతం, పార్టీ-ప్రభుత్వం మధ్య సమన్వయం, ఎస్ఐఆర్ అమలు తీరు, క్షేత్రస్థాయి పార్టీ కార్యకలాపాలపై రాష్ట్ర నాయకత్వం అధిష్ఠానానికి వివరించింది. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయి నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు చేపడుతున్న చర్యలను కేసీ వేణుగోపాల్‌కు తెలిపారు. పార్టీ బాధ్యతల అప్పగింత, శిక్షణ కార్యక్రమాలు, సంస్థాగత క్రమశిక్షణ, సమావేశాల నిర్వహణ, అనుసంధాన కేంద్రాల పనితీరు సమీక్ష, కాంగ్రెస్ కనెక్ట్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ వినియోగం వంటి అంశాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమగ్ర నివేదికను అధిష్ఠానానికి సమర్పించారు. పార్టీ బలోపేతానికి చేపడుతున్న చర్యలపై చర్చ ఈ సమీక్షలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేయడంపై అధిష్ఠానం పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలపై ఏఐసీసీ కీలక సమీక్ష నిర్వహించింది. అదేవిధంగా తెలంగాణలో పార్టీ బలోపేతానికి చేపడుతున్న చర్యలు, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్ అమలు తీరు, పార్టీ-ప్రభుత్వం మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై గంటకు పైగా చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే ఏఐసీసీ అన్ని రాష్ట్రాలకు సూచించిన ఆరు అంశాల కార్యాచరణ-6-పాయింట్ ఫార్ములా అమలు పురోగతిని కూడా కేసీ వేణుగోపాల్ సమీక్షించారు. పార్టీ నిర్ణయాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని నేతలకు ఆయన సూచించినట్టు తెలిసింది. కాగా సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం కూడా ఢిల్లీలోనే మకాం వేయనున్నారు.

## సీఎం విజయ్ సర్కార్‌కు ఎదురుదెబ్బ.. కరూర్ బాధితుల నియామకాలు రద్దు

కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ నియామకాలు రాజ్యాంగంలోని 14, 16 అధికరణాలకు (సమానత్వపు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు) విరుద్ధమని పేర్కొంటూ సోమవారం కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్. శక్తివేల్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసింది. "విషాదకర ఘటనలు సంభవించినప్పుడు పరిహారంగా ప్రభుత్వ ఉద్యోగాలను పంపిణీ చేయలేరు. ఇది ఇప్పటికే కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి, విధి నిర్వహణలో ఉండి మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అన్యాయం చేయడమే అవుతుంది" అని కోర్టు అభిప్రాయపడింది. ఇటువంటి నియామకాలను అనుమతిస్తే భవిష్యత్తులో అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల వంటి ఇతర ఘటనలు జరిగినప్పుడు కూడా బాధితులు ఇదే తరహా డిమాండ్లు చేసే ప్రమాదం ఉందని ధర్మాసనం హెచ్చరించింది. గత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్?లో ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ నిర్వహించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఇటీవలే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, తన కరూర్ పర్యటనలో బాధితుల కుటుంబాలకు చెందిన 31 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ అసిస్టెంట్ వంటి ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. వారిలో ఇప్పటికే 29 మంది విధుల్లో చేరారు. ఈ నియామకాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు, ప్రభుత్వ నిర్ణయం చట్టవిరుద్ధమని తేల్చింది. నేరుగా ఉద్యోగాలు కల్పించడానికి బదులుగా బాధితుల కుటుంబ సభ్యులకు నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక శిక్షణ వంటివి అందించి, వారు స్వశక్తితో ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించింది.

# రైతులు, విద్యార్థుల సంక్షేమంపై సీఎం ఫోకస్

ఈ ఏడాది పొడవునా ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో ఇప్పటికే తీసుకుంటున్న చర్యలతో పాటు రైతుల్లో మరింత చైతన్యం కల్పించాలని సీఎం పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో కలిగే పరిణామాలను రైతులకు వివరించడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుకు వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఇందుకోసం ప్రచార కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. ఏ ప్రాంతంలో ఏ పంట సాగు చేయడం అనుకూలమో రైతులకు వివరించి, పంటల బీమా కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల అందుబాటులో కొంత లోటు ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన స్పందనను ప్రస్తావిస్తూ, ఉద్యోగుల పనితీరు ప్రజల ఆలోచనలు, అవసరాలకు అనుగుణంగా మారాలని అన్నారు. రంపచోడవరం ప్రాంతానికి చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని శివాని ఆత్మహత్య ఘటనను సీఎం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. చదువులో అగ్రస్థానంలో ఉన్న శివాని మృతి తీవ్ర విషాదాన్ని కలిగించిందని పేర్కొన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేసేందుకు సైకోమెట్రిక్ పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని అధికారులు సీఎంకు వివరించారు. పరిస్థితులను నిపుణుల సేవలతో సమీక్షించడంతో పాటు అవసరమైన మేరకు ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక శిక్షణ అందించాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టు వద్దంది.. రేవంత్ హైడ్రా రంగనాథ్ను వదిలేస్తారా?

చెరువుల వైపు, నాలాల వైపు పొరపాటున కన్నెత్తి




చూసినా.. బుల్డోజర్లతో ప్రత్యక్షమై కంటిమీద కునుకు లేకుండా చేసిన హైడ్రా ఇప్పుడు న్యాయస్థానాల గేట్ల ముందు నిలబడింది. 'తగ్గేదేలే' అంటూ దండయాత్రలు చేసిన ఐఏఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌కు హైకోర్టు సింగిల్ బెంచ్ షాక్ ఇవ్వడంతో.. "ఇప్పుడేం చేస్తారు రేవంత్ సారూ?" అని ప్రతిపక్షాలు ఉత్కంఠగా చూస్తున్నాయి. కానీ సర్కార్ మాత్రం "గేమ్ ఇప్పుడే మొదలైంది మిత్రమా" అనే రీతిలో న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నట్లు టాక్.

### ఇది కేవలం రంగనాథ్ మేటర్ కాదు.. సర్కార్ ఇమేజ్ మ్యాటర్

పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ గొలుసులు, బడా బాబులు, పొలిటికల్ ప్రాభవం ఉన్న నేతలు.. ఇలా ఎవరినీ విడిచిపెట్టకుండా బుల్డోజర్ల సవ్వడితో దుమ్మురేపింది హైడ్రా. ఇప్పుడు ఒక్క సింగిల్ బెంచ్ ఆదేశంతో రంగనాథ్‌ను పక్కన పెడితే.. "మేము కొట్టిన దెబ్బకు హైడ్రా హడలిపోయింది" అని ప్రత్యర్థులు పండగ చేసుకుంటారు. అందుకే ఇది కేవలం ఒక ఆఫీసర్ ట్రాన్స్‌ఫర్ గొడవ కాదు.. రేవంత్ మార్క్ 'మాస్ ఇమేజ్' కాపాడుకునే పంచాయితీ అని సెక్రటేరియట్ వర్గాలు ముక్తకంఠంతో చెవులు కొరుక్కుంటున్నాయి.

లీగల్ రూట్.. సింగిల్ బెంచ్ నుంచి 'సుప్రీమ్' దాకా.. ప్రభుత్వం వెనక్కి తగ్గే రకం కాదుగా.. అందుకే చట్టపరంగా ఉన్న ప్రతి అవకాశాన్ని వాడేసుకోవాలని డిసైడ్ అయ్యారట... మొదట సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో 'రిట్ అప్పీల్' వేసి స్టే తెచ్చుకోవడం. "కమిషనర్ నియామకం అనేది మా ఎగ్జిక్యూటివ్ హక్కు, దీనికి ఎందుకు బ్రేకులు వేస్తారు?" అని లాయర్లతో గట్టిగా వాదించడం. ప్లాన్ - బీగా ఒకవేళ డివిజన్ బెంచ్‌లో బెడిసికొడితే.. డెల్లీ ఫ్లైట్ ఎక్కేసి స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడం. "ప్రజా ప్రయోజనాల కోసం కష్టపడే ఒక ఆఫీసర్‌ని ఒక కేస్ చూసి మార్చేస్తే ఎలా?" అని ఢిల్లీ పెద్దల ముందు వాదనలు వినిపించడం.

### ఆక్రమణదారుల ఆశలు... సర్కార్ ప్లాన్లు

ఏదైనా ఒక కఠినమైన సంస్కరణ తెచ్చినప్పుడు, దాన్ని నడిపించే 'రఫ్ అండ్ టఫ్' ఆఫీసర్లను కాపాడుకోవడం ప్రభుత్వాలకు అలవాటే. రంగనాథ్ గారి దూకుడు వల్ల ఇప్పటివరకు ఎన్నో చెరువులు శ్వాస పీల్చుకున్నాయి.. కోర్టుల్లో విచారణలు ఎలా సాగుతాయి? రంగనాథ్ గారు సీటులోనే ఉంటారా లేక కొత్త ఆఫీసర్ వస్తారా? అనేది సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపిస్తోంది. కానీ ఒక్కటి మాత్రం నిజం... హైడ్రా స్పీడ్ తగ్గకుండా చూడటానికి రేవంత్ సర్కార్ న్యాయస్థానాల్లో చివరి బంతి వరకు పోరాడటానికి ఫుల్లుగా ఫిక్స్ అయిపోయింది.

# ఇరాన్ నౌకపై ఉక్రెయిన్ దాడి...

కాస్పియన్ సముద్రంలో ప్రయాణిస్తున్న తమ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ బలగాలు జరిపిన దాడిలో ఒక నావికుడు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ దాడిపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ దేశ భద్రతను, ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఎంతటి కఠిన చర్యలకైనా వెనకాడబోమని స్పష్టం చేసింది. ఈ చర్యకు పాల్పడిన ఉక్రెయిన్‌కు రాబోయే రోజుల్లో తగిన శాస్తి జరుగుతుందని, యుద్ధం మరింత ముదరకుండా చూడాలంటే కీవ్ వైఖరిని ఐరోపా దేశాలు వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేసింది. పశ్చిమాసియాలో ఇప్పటికే యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. తమకు రష్యా-ఉక్రెయిన్ పోరుతో ఎలాంటి సంబంధం లేదని ఇరాన్ పదేపదే చెబుతున్నప్పటికీ... రష్యా నుంచి ఇరాన్ శాటిలైట్ సమాచారాన్ని పొందుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. గల్ఫ్ ప్రాంతాలు, అమెరికా మిలిటరీ స్థావరాలపై రష్యా సేకరించిన ఉపగ్రహ చిత్రాలను ఇరాన్ తన దాడుల కోసం వాడుకుంటోందని వ్యాఖ్యానించారు. అమెరికా విధించిన ఆంక్షల వల్ల చైనా తదితర దేశాల నుంచి వస్తువుల రవాణాకు ఇరాన్‌కు ఈ కాస్పియన్ సముద్ర మార్గమే దిక్కుగా మారింది. అలాంటి కీలకమైన దారిలో నౌకపై దాడి జరగడం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. ఇదిలా ఉంటే, ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు చెర్నిహివ్, ఖార్కివ్ నగరాలపై రష్యా ఆదివారం తెల్లవారుజామున క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఏకంగా 7 బాలిస్టిక్ మిస్సైళ్లు, 136 ఆత్మాహుతి డ్రోన్లతో రష్యా వైమానిక దాడికి తెగబడినట్లు ఉక్రెయిన్ ఆర్మీ వెల్లడించింది. ఈ దాడిలో ఆరుగురు అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు

కేసీఆర్ పాలనలో సింగరేణిని ఒక రాజకీయ వేదికగా మార్చేసి, దాని ఆదాయానికి కోలుకోలేని గండి కొట్టారని విమర్శించారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధిని పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ సింగరేణి పరిస్థితిలో పెద్దగా మార్పు ఏమీ రాలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, సింగరేణి పునరుద్ధరణకు, కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో
# బహిరంగ చర్చకు నేను సిద్ధం

ఈ చర్చ కేవలం డీఎస్సీకే పరిమితం కాదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన లిక్కర్, భూ కుంభకోణాలపై కూడా చర్చిద్దాం" అని సవాల్ విసిరారు. 2 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత టీడీపీది అయితే, ఐదేళ్లలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయని నీచ చరిత్ర జగన్‌ది అని లోకేశ్ ధ్వజమెత్తారు. "వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేసి అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతున్నారు. మేము 150 రోజుల్లో అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తే, దాన్ని అడ్డుకోవాలని 150 కేసులు వేశారు. ఆ కేసులన్నీ కోర్టులు కొట్టివేయడమే మా చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అభివృద్ధి, సంక్షేమం అయితే.. గొడ్డలి పార్టీ విధానం విధ్వంసం, బూతులు, బాబాయ్‌ను గొడ్డలితో లేపేయడం, తల్లి, చెల్లిని ఇంటి నుంచి తరిమేయడం అని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' (సీసీడీ) అనే జబ్బు ఉందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి తీసుకొచ్చిన ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి పరిశ్రమలను తానే తెచ్చానని జగన్ చెప్పుకోవడం ఆయనకున్న జబ్బు లక్షణమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్ల బండిలా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ విజయాలను, వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాలు గెలిచేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు..

ఆదేశించిన నేపథ్యంలో, మాజీ ఎంపీ, తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత 'ఎక్స్' వేదికగా స్పందించారు. ప్రస్తుత ప్రభుత్వ నిరంకుశ ధోరణులను హైకోర్టు తీర్పు ఎండగట్టిందని, అక్రమ నిర్మాణాల సాకుతో పేదల ఇళ్లను కూల్చివేస్తున్న ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు వంటిదని కవిత విమర్శించారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని ఆమె డిమాండ్ చేశారు. న్యాయస్థానం ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘిస్తున్న హైడ్రా పనితీరుపై గతంలోనే హైకోర్టు తీవ్ర హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ఆ సంస్థ తీరులో మార్పు రాలేదని ఆమె ఆక్షేపించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాస్తవాలను గ్రహించాలని, పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరొక న్యాయం అన్నట్లుగా కాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ఇదిలావుండగా, హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తప్పించాలని హైకోర్టు ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ధిక్కరణ కేసుల్లో ఆయన పదేపదే నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేసిన న్యాయస్థానం, ఆయన కోరిన క్షమాపణను తిరస్కరించింది. రంగనాథ్ స్థానంలో మరో సమర్థుడైన అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది.

## జంతర్ మంతర్ నిరసనలో
# 2,873 మంది నేరస్థులు..

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిర్వహించిన నిరసనలో భారీ సంఖ్యలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు ఉన్నట్టు ఢిల్లీ పోలీసులు గుర్తించారు. జులై 20 నుంచి 25 మధ్య జరిగిన ఈ ఆందోళనల్లో ఏకంగా 2,873 మంది నేర నేపథ్యం ఉన్న వ్యక్తులు పాల్గొన్నారని పోలీసు వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్), ఇతర సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీరిని గుర్తించినట్టు ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు.




ఈ పరిణామం ఢిల్లీ పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు గుర్తించిన ఈ వ్యక్తులలో చాలా మందిపై హత్య, అత్యాచారం, పోక్సో చట్టం కింద కేసులు, కిడ్నాప్, దోపిడీ వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి. వీరిలో కనీసం 989 మంది అత్యంత తీవ్రమైన నేరాలకు పాల్పడినట్టుగా పోలీసులు అనుమానిస్తున్నారు. వీరిలో కొందరు పదేపదే నిరసన ప్రదేశానికి వచ్చి వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. విద్యార్థుల ముసుగులో సంఘ విద్రోహ శక్తులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా నిరోధించేందుకే జంతర్ మంతర్ వద్ద నిఘా పెంచినట్టు అధికారి వివరించారు. నిరసన ప్రదేశం యొక్క ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లతో పాటు, నగరంలోని కీలక ప్రాంతాలు, సరిహద్దు ప్రవేశ మార్గాల వద్ద పోలీసులు హై-రిజల్యూషన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ ఎఫ్ఆర్ఎస్ కెమెరాలు తీసిన చిత్రాలను, వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన నేరస్థులు, పరారీలో ఉన్నవారు, హిస్టరీ-షీటర్ల వివరాలున్న డేటాబ్యాంక్‌తో పోల్చి చూశారు. ఈ ప్రక్రియలోనే ఇంత పెద్ద సంఖ్యలో నేరస్థులు ఆందోళనల్లో పాల్గొన్నట్టు బట్టబయలైంది. గుర్తించిన వారిలో ఎక్కువ మంది ఈశాన్య ఢిల్లీలోని సీలంపూర్, చాంద్ బాగ్, జాఫ్రాబాద్‌తో పాటు ఆగ్నేయ ఢిల్లీలోని జామియా నగర్, షాహీన్ బాగ్, ఓఖ్లా ప్రాంతాలకు చెందినవారని తేలింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే వీరిని ఉద్దేశపూర్వకంగా నిరసన ప్రదేశానికి పంపారా? లేదా పాకిస్థాన్ నుంచి పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ వీరిని ప్రభావితం చేస్తూ భద్రతా బలగాల గురించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయా? అనే కోణంలో పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జులై 20న జంతర్ మంతర్, ఇతర ప్రాంతాలలో జరిగిన హింసాత్మక ఘటనలలో వీరి ప్రమేయం ఉందా అనే దానిపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## నంద్యాల అంజుమన్ స్కాలర్షిప్స్ పంపిణీ ఆగస్టు 2 ,ఆదివారం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రతి సంవత్సరం ఇస్తున్నట్లే ఈ సంవత్సరం నంద్యాల



అంజుమన్ ఆధ్వర్యంలో పదవతరగతిలో ఉత్తీర్ణత సాధించిన ముస్లీం విద్యార్థిని విద్యార్థులకు ఆగస్టు 2 వ తేది ఆదివారం ఉదయం 09.30గం నుండి 1గం వరకు ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా గల అంజుమన్ షాదిఖానాలో పంపిణి చేయనున్నట్లు అంజుమన్ అధ్యక్షులు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు.ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న నంద్యాల వాసులు, 550 విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 3000/- నగదు చెక్కులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. గమనిక: స్థలాభావం వల్ల విద్యర్థుల ద్విచక్ర వాహానాలకు షాదిఖానాలో అనుమతించబడవు. కావున వీలైనంతవరకం విద్యార్థులు వాహనాలు తీసుకొని రావద్దని, తెచ్చిన వాహాన పార్కింగ్ స్వయంగా చూసుకోవాలని సూచించారు.

## కూటమితోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

మహానంది, పల్లె వెలుగు కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల



చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహానందిలో 'రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి సంక్షేమం' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలితాల కరపత్రాలను అందజేసి వివరించారు. రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు అభివృద్ధి పనుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఉల్లిమధు, భాష్యం రాముడు గౌడ్, గంగవరపు మహేశ్వర్ రెడ్డి, గంగిశెట్టిమల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## యోగాలో కస్తూరిబా బాలికలు స్టేట్ కు ఎంపిక



దొర్నిపాడు జూలై 27 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న జాహ్నవి ఎనిమిదవ తరగతి చదువుతున్న సుస్మిత పదవ తరగతి చదువుతున్న సంకీర్తనలు యోగాలో స్టేట్ కుఎంపికైనట్లు పాఠశాల ఎస్,ఓ జయమణితెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ లో జరిగినయోగా శిక్షణ ఎంపికలో మా పాఠశాలకు చెందిన అండర్ 10,12 ,12 ,14, 14 ,16 విభాగాలకు చెందిన జాహ్నవి ,సుస్మిత,సంకీర్తనలుఅనే ముగ్గురుబాలికలు స్టేట్ కి ఎంపికైనట్లు ఆమె తెలిపారు, మా పాఠశాల విద్యార్థులు చదువు లోనే కాకుండా క్రీడలు, యోగ,వంటివాటిలోకూడమంచి ప్రతిభ కనబరుస్తున్నారు అన్నారు, ప్రతిభ చూపడానికి కృషి చేసినఉపాధ్యాయులకు అభినందనలుతెలియజేస్తున్నానుఅన్నారు

## థాయిలాండ్ ఇంటర్న్ షిప్ కు ఆర్జీఎం విద్యార్థుల ఎంపిక ..

పాణ్యం, జూలై, 27 పల్లె వెలుగు : మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల




విద్యార్థులు థాయిలాండ్ లోని ఏఐటి ప్రతిష్టాత్మక ఇం టర్న్ షిప్ కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఏఐసిటిఈ ఎద్యు సిల్క్ సంయుక్తంగా నిర్వహించిన కఠినమైన ఎంపిక ప్రక్రియలో నెగ్గి గ్రామీణ నేపథ్యం ఉన్న ఆరు మంది ప్రతిభావంతులైన విద్యార్థులు జి. మహేంద్ర నాథ్ రెడ్డి (సిఎస్సి), ఎస్ అబ్దుల్ కలాం (సివిల్) ఎస్ మెహేక్ అంజుమ్ ( ఈ సిఈ), జి. నిత్యశ్రీ (సి ఎస్ ఈ డేటా సైన్స్ ), ఎం అమర్ (సి ఎస్ఈ, ఏఐఎంఎల్), సోముల నాగవర్ధన్ రెడ్డి( మెకానికల్ )లో థాయిలాండ్ లోని బ్యాంకాక్ లో గల ప్రపంచ ప్రఖ్యాత ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏఐటి) లో ఇంటర్న్ షిప్ కు ఎంపికయ్యారన్నారు. ఈ అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమం ఈనెల 27 నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ఎంతో కీలకమవుతుందన్నారు. ఏఐటి శిక్షణ ద్వారా విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా గ్లోబల్ ప్రాజెక్టులు, లైవ్ వర్కింగ్ ఎన్విరాన్మెంట్ పై ప్రత్యక్ష అనుభవాన్ని సాధిస్తారన్నారు. అత్యాధునిక సాంకేతికతలపై పట్టు సాధిస్తారన్నారు. ఉత్తమ ఉద్యోగ అవకాశాలు పొందడమే గాక సాఫ్ట్ సిల్క్ సంస్కృతులపై అవగాహన కలుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం శాంతి రాముడు, ఎండి శివరాం కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, హెచ్ ఓ డి డాక్టర్ సుబ్బారెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

## డోర్ టు డోర్ ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారభించిన
## 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల





టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో మొదటి రోజు డోర్ టు డోర్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల ఎమ్మెల్యే,మంత్రి వర్యులు ఎన్ ఎం డి ఫరూక్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్,రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి.ఫయాజ్ సూచనల మేరకు 38 వార్డు వైయస్సార్ నగర్ నందు డోర్ టు డోర్ క్యాంపెన్ నిర్వహించడం జరిగింది అని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే సూపర్ సిక్స్ దాదాపుగా అమలు చేస్తున్నాం అని ఆయన అన్నారు. చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి 15,000, ప్రతి రైతుకు ఏడాదికి, 20వేల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం,నిరుద్యోగ యువతకు మెగా డియస్సి వంటివి పూర్తి చేసాం అని ఆయన అన్నారు.అదే విదంగా రోడ్లు,డ్రైనేజి వంటివి రెండు సంవత్సరాల కాలంలోనే వార్డు నందు దాదాపుగా 4కోట్ల రూపాయల నిధులు పూర్తి చేసాం అని ఆయన అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మా వార్డు నందు తెలుగుదేశం పార్టీ జండా ఎగర వేస్తామని అని ఆయన అన్నారు.అదే విధంగా ప్రతిరోజు 30కుటుంబాలు సందర్శించి మై టీడీపీ యాప్ నందు వారి వివరాలు సేకరించి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు, చిన్న రాముడు,ఉజార్ బాషా,ప్రియాంక,జానీ మరియు బూత్ ఇంఛార్జీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయం.

- టీడీపీ లేదా జేడీయూకి విద్యాశాఖ ఇవ్వాలి.
- విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి.
- సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత నిరంతర పోరాటాలు, త్యాగాలతో సాధించిన చారిత్రాత్మక ప్రజాస్వామ్య విజయమని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పేర్కొన్నారు. ఈ విజయం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అహంకారానికి లభించిన పరాజయమని వ్యాఖ్యానించారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవేశ పరీక్షలలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల ఆత్మశాంతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ?అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ గత 12 ఏళ్ల మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, తిరోగమన విధానాలకు ఈ రాజీనామా చెంపపెట్టు అని విమర్శించారు. విద్యా వ్యవస్థ అనేది దేశ భవిష్యత్తుకు పునాది అని, కేవలం రాజకీయ మార్పులతోనే కాకుండా పారదర్శకత, కఠినమైన నిబంధనలతో మాత్రమే విద్యార్థుల భవిష్యత్తును కాపాడగలమని చెప్పారు. కేంద్ర విద్యాశాఖను బీజేపీకి కాకుండా లౌకిక భాగస్వామ్య పక్షాలైన టీడీపీ లేదా జేడీయూలకు కేటాయించాలని, విద్యా వ్యవస్థ కాషాయీకరణకు దారితీసే 'నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ ఈ పీ-2020)'ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రవేశ పరీక్షల విధానంలో అవకతవకలకు కారణమవుతున్న నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని, అక్రమాలకు పాల్పడే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించేలా చట్టాలు చేయాలని స్పష్టం చేశారు. పేపర్ లీకేజీల వల్ల బలైపోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం అందజేయడంతో పాటు, హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తూ, విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ వైపు నెడుతున్న నిరంకుశ విధానాలపై యువత గళమెత్తి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శులు భూమిని శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏ. ధనుంజయుడు, డి. శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్ .సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఆర్. సామేలు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి. పి రాజు సిరివెళ్ల కార్యదర్శి మధు. సిపిఐ నాయకులు బుక్కాపురం రాజా.తదితర నాయకులు పాల్గొన్నారు.

## మట్టి మనుషులు సృష్టికర్తలు

పల్లె వెలుగు:మట్టి నుండి పుట్టింది జీవం మట్టితోనే ముడి పడింది.జీవితంకుమ్మరి చేతిలోఆకృతి దాల్చే మట్టిపాత్రలు కుండలు ఆరోగ్యానికి అమృతం లాంటివి.ఈ నేల తల్లి ఇచ్చిన వరం కుమ్మర వృత్తి మట్టితోమాణిక్యాలు చేసిఆధ్యాత్మిక సాంస్కృతిక వైభవం పునరుత్తేజానికి నిరంతరం శ్రమించే కుమ్మర వృత్తి కార్మికుడి వృత్తి కౌశలానికి ప్రతీక కుమ్మరంసారెపై తిరిగేచక్రం కాలచక్రం కుమ్మరి శ్రమలోనే ఉంది.సమాజ హితం మట్టి ముద్దను అమృత భాండంగా మార్చే కుమ్మరి చేతుల్లో ఉంది.సృష్టి చమత్కారంఎండనక వాననక మట్టిని పిసికి పసిపాపల దానికి రూపం ఇచ్చి కుండై ఊరి దాహం తీర్చే పుణ్యమూర్తికుమ్మరి కుమ్మరం సమాజ ప్రగతికి మూలమైన శ్రామిక కీర్తి శ్రమ సంస్కృతికి ప్రతిబింభం ఆధునిక నాగరికత ఎన్ని రంగులు మార్చినా కుమ్మరి చేసిన మట్టి పాత్రల విలువ మారునా?మట్టిపాత్రల్లో వంట ఒంటికి మంచిది బిపి షుగర్ క్యాన్సర్ వ్యాధులను నిరోధించిరోగనిరోధక శక్తిని పెంచుతుంది.మనిషి పుట్టుక పెళ్లి చావుకుమానవ జీవితంతో కుమ్మరి చేసిన కుండకు విడదీయరాని సంబంధం ఉంది.పండుగైన పబ్బమైన ప్రమిదై వెలిగేది సంస్కృతిని నిలబెట్టి జీవనజ్యోతిని వెలిగించేది కుమ్మరి చేసిన మట్టి పాత్రల్లోనే మట్టిని ప్రేమిద్దాం కుమ్మరవృత్తి గౌరవిద్దాం నేషనల్ క్లే డే వారోత్సవాల సందర్భంగా కుమ్మర వృత్తిదారుల శ్రమను గౌరవిద్దాం.ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు పాటుపడి అందరికీ ఆరోగ్యాన్ని అందించే కుమ్మర వృత్తిని ప్రభుత్వం పౌరసమాజం పునర్జీవింప చేయాలి.ప్రభుత్వం యూనివర్సిటీల్లో వృత్తి విద్యా సంస్థల్లో పింగాణి టెర్రకోట పాటరీ కోర్సును పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టీ యువతకు ఉపాధి కల్పించాలి.కుండలో నీరుచల్లదనాన్ని ఇస్తుంది.వాటిని తయారుచేసే కుమ్మరి శ్రమ మాత్రం సమాజానికి జీవనాన్ని ఇస్తుంది.మట్టి పాత్రలను వాడటంఅంటే కేవలం ప్రకృతిని ప్రేమించడం కాదు మన సంస్కృతిని ప్రజారోగ్యాన్ని సహజ వనరుల సంరక్షణ మానవ వనరుల వికాసం శ్రమ జీవన సౌందర్యాన్ని గౌరవించడం నేషనల్ క్లేడే వారోత్సవాల సందర్భంగా ప్లాస్టిక్ ను వీడుదాం.మట్టిని ఆదరిద్దాంశ్రమ నీ సృష్టి మట్టి నీఅస్తిత్వం అని నిరూపించిన కుమ్మరి వృత్తి ఆదరిద్దాం.మన దేశ సంస్కృతి వారసత్వం నాగరికతను జగతికి చాటుదాం.ప్లాస్టిక్ ను వీడుదాం మట్టిపాత్రలు ఆదరిద్దాం.చల్లని కుండ ఆరోగ్యానికి అండ మట్టిని ప్రేమిద్దాం జీవాన్ని గౌరవిద్దాం ప్లాస్టిక్ హటావో మట్టిపాత్రలు బచావో మట్టిని రక్షిద్దాం.రేపటి తరాన్ని దీవిద్దాం.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ కుమ్మర సంఘంకార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం హైదరాబాద్.

## నంద్యాలలో వక్ఫ్ భూముల పరిరక్షణకు కలెక్టర్‌కు ముస్లిం సంఘాల వినతి పత్రం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల



పట్టణంలోని సున్నీ మసీదు కమిటీ, జామియా మసీదు కమిటీ మరియు వివిధ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో వక్ఫ్ భూముల పరిరక్షణ కోరుతూ జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా ముస్లిం సంఘాల నాయకులు మాట్లాడుతూ, శాంతిరాం ఆసుపత్రి సమీపంలోని సున్నీ మసీదుకు సంబంధించిన మొత్తం 34 ఎకరాల వక్ఫ్ భూమి ఉందని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఈ భూమిలో సుమారు 24 ఎకరాల్లో మసీదు, ఈద్గా ఉండగా, అక్కడ ముస్లిం సమాజానికి సంబంధించిన ప్రార్థనలు, ధార్మిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మిగిలిన సుమారు 11 ఎకరాల భూమి ఖాళీగా ఉందని పేర్కొన్నారు.
ఆ ఖాళీ భూమిలో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం తీసుకోవాల్సి వస్తే, చట్ట ప్రకారం ప్రత్యామ్నాయంగా అదే విస్తీర్ణంలో 11 ఎకరాల భూమిని మరోచోట కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. నంద్యాల జిల్లా ఇమాములు సంఘము అధ్యక్షులు అంజాద్ బాషా సిద్ధికి మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులు దేవుని సొత్తుగా పరిగణించబడతాయని, వాటిని కొనుగోలు చేయడం, విక్రయించడం లేదా బదిలీ చేయడం ఎవరికీ హక్కు కాదని ముస్లిం సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు. వక్ఫ్ భూముల పరిరక్షణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోముఫ్తీ మహ్మద్ రఫీ, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ బెండకాయల ఇస్మాయిల్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# నంద్యాల తలమానికంగా "ఫుర్ఖాన్".

## పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న టీం ను అభినందించిన అబ్దుల్ సమద్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల ప్రజలకు ఫుర్ఖాన్ పేరు సుపరిచితమే! మరీ ముఖ్యంగా ముస్లీం ప్రజలకు అతి సన్నిహితమైనది ఫుర్ఖాన్ ప్రదేశం ఫుర్ఖాన్ అంటే దివ్య ఖుర్ఆన్ కు మరో పేరు కూడా మంచి చేడులను తర్కించే గీటురాయిగా ఈ పదం పేర్కొన బడింది. ఇక్కడే అతీపురాతమైన ఫుర్ఖాన్ ఈద్గా సంవత్సరంలో రెండు ప్రధాన పండుగలు రమజాన్, బక్రీద్ ఈద్ మేళాలో ముస్లీం ఆప్యాయత కలయిలకు నిదర్శనంగా నిలుస్తుంది. నంద్యాల ముస్లిం ప్రజానీకం డెబ్బై శాతం అల్ ఫుర్ఖాన్ ఈద్గా లోనే ఈద్ నమాజ్ ఆచరిస్తారు. మరి ముఖ్యంగా ప్రముఖ ముస్లీం నాయకులు, రాజకీయ నాయకులు ఇక్కడే నమాజ్ ఆచరించడం ఆనవాయితి. అందరికి ఆకర్షణగా చిన్న వనాన్ని తలపిస్తుంటుంది ఫుర్ఖాన్ ఈద్గా. ఈద్గాను అనుకొని అతి ప్రాచీనమైన ఫుర్ఖాన్ ఖబరస్థాన్ పకృతి ఒడిలో సేదతీరినట్లు ఉంటుంది. ముస్లిం ప్రజలు తమ పూర్వికులను మననం చేసుకుంటు వారి స్మృతిలో పలుమార్లు ఖబరస్థాన్ సందర్శిస్తుంటారు. ఖబరస్థాన్ ను సందర్శించడం ప్రవక్తా ముహమ్మద్ (స) సాంప్రదాయం కూడా. ఖబరస్థాన్ అభివృద్ధికి ప్రభుత్వం తరుపున కోటి రూపాయలు ఆమోదించి ఇప్పటికే అరవై లక్షల వరకు రాష్ట్ర మైనార్టీ శాఖామంత్రి ఎన్. ఎండి. ఫారూఖ్ విడుదల చేసారు. నంద్యాల వాసిగా ఆయన ఖబరస్థాన్ అభివృద్ధికి కంకణబద్దులై ఉన్నారు. మనియార్ ఖలీల్ అధ్యక్షులుగా ఉన్న అల్ ఫుర్ఖాన్ కమిటి ఇప్పటికే తగిన ప్రణాళికలు రూపొందించి పనులు ప్రారంభించటానికి సిద్ధంగా ఉంది. నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ అధ్యక్షతన నంద్యాల ముస్లిం ప్రజానీకానికి పలు ఆర్థిక సేవలు అందిస్తున్న అంజుమన్ సంస్థ కూడా మరో కోటి రూపాయలు ఫుర్ఖాన్ ఖబరస్థాన్ కు ఖర్చు చేయుటకు సంసిద్ధత ప్రకటించి ముందుకు వచ్చింది. మరో సంవత్సరలో అల్ఫుర్ఖాన్ రూపురేఖలు మారిపోయి రాష్ట్రానికే వెన్నె తెచ్చే విధంగా ఖబరస్థాన్ రూపుదిద్దకుంటుందని నంద్యాల ముస్లీం ప్రజానీకం ఆతురతతో ఎదురుచూస్తున్నారు. ఇక్కడే మస్జిద్-ఎ-అల్ ఫుర్ఖాన్ వెయ్యి మంది ఒకే సారి నమాజ్ చదివే సౌకర్యంతో వెలసి ఉంది. ప్రస్తుతం హాఫీజ్ అబ్దుల్ హాది ఇమాంగా, ఖుద్బా ప్రసంగీకులుగా గత రెండు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నారు. హాఫీజ్ హాది ప్రిన్సిపాల్ గా "దారుల్ ఉలూమ్ సబీలుల్ హుదా" పేరుతో మగా పిల్లలతో ఓ మదరసా నిర్వహించబడుతుంది. 70-100మంది పిల్లలు హిఫ్జ్ (ఖుర్ఆన్ కంఠస్థం) హదీసులు నేర్చుకుంటు ఆలీం కోర్సు కూడా పూర్తి చేస్తారు. ఇక్కడా అరబ్బీతో పాటు ఉర్దూ, తెలుగు, ఇంగ్లీష్ కూడా నేర్పించడం విశేషం. చాలా మంది పేద, అనాధ పిల్లలు ఇక్కడా ధార్మిక విద్య అభ్యసిస్తున్నారు. ఇప్పటికే పచ్చని చెట్లతో పర్యావరణాన్ని రక్షిస్తున్న అల్ ఫుర్ఖాన్ కాపౌండు చుట్టూ ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్న మున్నా ఖాన్, అహమ్మద్ హుసేన్, దస్తగిరి నిస్వార్థ సేవలను గమనించిన నంద్యాల జమాఆతె ఇస్లామీ హింద్ అధ్యక్షులు అబ్దుల్ సమద్ వారితో పాటు సేవలో పాల్గొని అభినందించారు.

# నంద్యాలలో జూలై 30న మెగా జాబ్ మేళా.

**☛16 ప్రముఖ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు.**

**☛నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి.**

**☛జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఏ పీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో నంద్యాల నియోజకవర్గంలోని పీఎస్సీ ఉ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నంద్యాలలో ఈ నెల జూలై 30న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో మెగా జాబ్ మేళా, ఇండియా స్కిల్స్ కాంపిటీషన్స్ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ సోమ శివారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెగా జాబ్ మేళాలో 16 ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొని అభ్యర్థుల ఎంపిక చేపట్టనున్నట్లు తెలిపారు. స్నైడర్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్, పిట్టి ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఏథర్, కియా




ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హిల్టన్ టొబాకో ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, టాటా ఎలక్ట్రానిక్స్, ముత్తూట్ మైక్రోఫిన్, అల్లైడ్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్, ఎల్ అండ్ టీ కన్స్ట్రక్షన్, పసిఫిక్ ఇంజినీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్‌ఎస్‌కే బిజినెస్ ప్రైవేట్ లిమిటెడ్, సుజల పైప్స్, హెటెరో ల్యాబ్స్, ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొనడానికి అర్హులని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను పొందాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9182217075, 8297812530 నంబర్లను సంప్రదించవచ్చని, అలాగే ఝఅజూబఅఝఎ.ఖజూ.స్త్రశీ఑.అఅ వెబ్‌సైట్ ద్వారా కూడా సమాచారం పొందవచ్చని తెలిపారు.

# జలధార విజయానికి కృషి చేసిన అధికార బృందానికి కలెక్టర్ అభినందనలు.

**● ప్రధాని ప్రశంసలు సమిష్టి కృషికి దక్కిన గౌరవం. ● జల సంరక్షణలో నంద్యాల ఆదర్శం.. అధికారులను అభినందించిన కలెక్టర్. ● రూ.1 కోటి అవార్డు లక్ష్యంగా మరింత సమిష్టి కృషి చేయాలి : కలెక్టర్ రాజకుమారి గణియా.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జల సంరక్షణలో నంద్యాల జిల్లా సాధించిన విశిష్ట విజయానికి కృషి చేసిన జలదార బృందాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో "క్యాచ్ ది రైన్" కార్యక్రమంలో నంద్యాల జిల్లా పనితీరును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రశంసించడంపై సంబంధిత అధికారులు కలెక్టర్ ను అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన డీడబ్ల్యూఎంఏ పీడీ సూర్య నారాయణ, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, వాటర్ రిసోర్సెస్ ఎస్ఈ శంకర్ రెడ్డి , గ్రౌండ్ వాటర్ డీడీ రఘురామ్ తో పాటు సంబంధిత అధికారులను కలెక్టర్, ఆర్డీఓ విశ్వనాథ్, జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తమ కృషికి మన్ కీ బాత్ కార్యక్రమంలో గుర్తింపు లభించడం తనకు ఇది నాలుగోసారి కావడం విశేషమన్నారు. గతంలో విజయనగరం జిల్లాలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా రికార్డు స్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణం, "చిట్టి గురువులు" పేరుతో వయోజన అక్షరాస్యతకు చేపట్టిన వినూత్న కార్యక్రమం, వయోజన విద్య కోసం ప్రత్యేక పాఠ్యపుస్తకం రూపొందించడం వంటి కార్యక్రమాలు జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు.

జలధార కార్యక్రమంలో అవార్డు కోసం కాకుండా ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేసినప్పటికీ, దేశంలోని 802 జిల్లాల్లో 21వ స్థానం, దక్షిణ భారత జోన్‌లో 10వ స్థానం, రాష్ట్రంలో 4వ స్థానం సాధించడం గర్వకారణమన్నారు. దేశంలో ప్రస్తుతం టాప్-50లో ఉన్నందున రూ.25 లక్షల అవార్డు వచ్చే అవకాశముందని, అయితే అందరూ ఇదే స్ఫూర్తితో మరింత కృషి చేసి దక్షిణ జోన్‌లో అగ్రస్థానాన్ని సాధించి రూ.1 కోటి అవార్డును నంద్యాల జిల్లాకు తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ లీలావతి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పనాధికారి సోమశివారెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఛాంబర్‌లో జలధార బృందం అధికారులు ఆయనను కలిసి శాలువా, మొమెంటో తో అభినందనలు తెలిపారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగంలో ఎన్‌పీటీఈఎల్ అవగాహన కార్యక్రమం

నంద్యాల, జూలై 27. పల్లె వెలుగు:నంద్యాలలోని శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల





(స్వయంప్రతిపత్తి) లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ ఐఈఈఈ మైక్రోవేవ్ థియరీ టెక్నాలజీ సొసైటీ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ఆధ్వర్యంలో "ఎన్‌పీటీఈఎల్ ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా అభ్యాసంలో పరివర్తన" అనే అంశంపై 2026 జూలై 27, సోమవారం ×× బి.టెక్ ఈసీఈ విద్యార్థుల కోసం ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీటీఈఎల్ , ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్. మహమ్మద్ ఇలియాస్ వనరుల వ్యక్తిగా పాల్గొన్నారు. ఆయన ఎన్‌పీటీఈఎల్ మరియు స్వయం ఆన్‌లైన్ కోర్సుల ప్రాముఖ్యత, నమోదు విధానం, పరీక్షా విధానం, సర్టిఫికేషన్ ప్రమాణాలు, ఫీజు రాయితీ అవకాశాలు, అలాగే విద్యా మరియు ఉద్యోగ పరంగా ఎన్‌పీటీఈఎల్ సర్టిఫికెట్ల వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సుల్లో చురుకుగా పాల్గొని తమ సాంకేతిక నైపుణ్యాలనుపెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డా. యం. వి. సుబ్రహ్మణ్యం , ఈసీఈ విభాగాధిపతి డా. వై . మల్లికార్జున రావు మరియు అధ్యాపకులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థులు ఎన్‌పీటీఈఎల్ కోర్సులను సద్వినియోగం చేసుకొని విద్యా మరియు వృత్తి పరంగా ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## శాకంబరి అలంకారంలో శ్రీ కామేశ్వరి అమ్మవారు



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారు శాకంబరీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సోమవారం ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఆషాడ మాసం పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల ఆకుకూరలతో అలంకరించారు. క్షేత్రంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న శాకంబరీ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఆకు కూరలతో అలంకరించారు. మహానంది గ్రామానికి చెందిన భక్తులు ఈ ఉత్సవానికి సహకరించారని వేద పండితులు రవిశంకర అవధాని తెలిపారు. మంగళ, బుధవారాల్లో ప్రత్యేక అలంకరణలు ఉంటాయన్నారు.

# నేర నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యం

**● రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్ ● లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు. ● రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం**





పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభ ద్రతల పరిరక్షణ కోసం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృ తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా నేరాల నియంత్రణకు అనుమానాస్పద వ్యక్తులు, వాహనా లను తనిఖీ చేస్తూ, ప్రజల్లో భద్రతాభా వాన్ని పెంపొందించే చర్యలు చేపడు తున్నారు. కర్నూలు, ఎమ్మిగ నూరు, పత్తికొండ, ఆదోని సబ్ డివిజన్ల పరిధిలో పోలీసులు కట్టుదిట్టంగా విజిబుల్ పోలీ సింగ్ నిర్వహించారు. కర్నూలు నగరం లో కర్నూలు తాలూకా సీఐ తేజా మూర్తి ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ పోలీ సు బృందాలు విస్తృత తనిఖీలు చేప ట్టారు. నగరంలోని పలు లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా రహదారి ప్రమాదాల నివారణకు"స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వాహన దారులకు అవగాహన కల్పిస్తున్నా రు. ప్రజలు పోలీసులకు సహకరిం చాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించా లని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 27 : బండి ఆత్మకూరు గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, మండల తహసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. బండి ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ సోమవారం గ్రామ ప్రత్యేక అధికారి పద్మావతమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజల నుండి సమస్యల విషయంలో ఫిర్యాదులు అందినప్పుడు వాటి విషయంలో సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కార్యదర్శికి సూచించారు. గ్రామంలో పారిశుధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని కార్యదర్శికి సూచించారు.

## ఇంటింటికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను





ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కల్లూరు అర్బన్ పరిధిలోని 41వ వార్డు ఎన్టీఆర్ నగర్, నేతాజీ నగర్‌లలో పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి అర్హుడికీ పథకాల ఫలాలు అందుతాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, పాణ్యం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు చల్లా లక్ష్మీ ప్రసాద్, వార్డు నాయకులు జనార్ధన్ ఆచారి, జవ్వాజి గంగాధర్ గౌడ్, నాగేశ్వరరావు, ఆర్. రాఘవేంద్ర, ఖాదర్, ఇమ్మనియేలు, గాంధీ, జంగాల వెంకటేశ్వర్లు, ప్రకాష్‌లతో పాటు కూటమి పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం.

- ప్రతి వినతిపై సత్వర చర్యలు తీసుకోవాలి
- **పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఆదోని ఆర్డీవో కె. అరుణ దేవి.**

ఆదోని (పల్లె వెలుగు): ప్రజల సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కె. అరుణ దేవి





తెలిపారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్--పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్స్, వారసత్వ మార్పులు, సామాజిక భద్రతా పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు, ఇతర పరిపాలనా అంశాలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆర్డీవో, అర్జీదారుల సమస్యలను ఓపికగా విని సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పరిష్కరించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సేవలు సకాలంలో అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ సమర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతోందని, ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆర్డీవో తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలోకి గోమాత,

**గోమాతకు ఆహారం తినిపిస్తున్న జిల్లా అధికార ప్రతినిధి దేశాయ్ గురురాజ్,,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 27 గురుబ్యోన్నమ, ఎమ్మిగనూరు బిజెపి అసెంబ్లి కార్యాలయంలో గోమాత ప్రవేశించి దర్శనం తీసుకున్నారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ గోమాతకు పాదాభివందనం చేస్తూ ఈ ఆకస్మిక పరిణామం భారతీయ జనతా పార్టికి ఎంతో శుభదాయకం అని కొనియాడారు. అనంతరం గోమాతకు ఆహారం తినిపించారు.

# కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 27: రెండేళ్ల కూటమి ప్రభుత్వం హయాంలో పేద ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వాన్ని మరో మారు ఆశీర్వదించాలని బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి కంచర్ల లింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో కూటమి రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించే భాగంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి లింగారెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే పేద ప్రజలకు 4000 రూపాయల పెన్షన్ అన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క గ్రామంలో కూడా సిమెంటు రోడ్లు నిర్మించిన పాపాన పోలేదన్నారు. రైతుల సంక్షేమ అంటూ వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకూడని తప్ప, రైతు సంక్షేమానికి, అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కూటమి ప్రభుత్వం హయాంలోనే అమలు చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కొరకు రాజకీయాల కతీతంగా సంపూర్ణ సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు మరో మారు ఆశీర్వదించాలని లింగారెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మధుసూదన్ రెడ్డి, కో యూనిట్ ఇన్చార్జి మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, శివన్న తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. బి కోడూరు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొండమాల చలమయ్య ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజల కోసం చేసిన కృషిని వివరిస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.

- **కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్.**
- **ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 100 ఫిర్యాదులు.**





పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరి ష్కరించాలని పోలీసు అధికా రులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ వారి క్యాంపు కార్యా లయంలో కర్నూలు ఎస్పీ విక్రాం త్ పాటిల్ సోమవారం ప్రజా ఫి ర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫి ర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమంకు వచ్చిన ప్రజల సమస్య ల వినతులను స్వీకరించి ఫిర్యా ది దారులతో జిల్లా ఎస్పీ మాట్లా డి వారి యొక్క సమస్యలను అ డిగి తెలుసుకున్నారు. ప్రజా ఫి ర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమానికి ఈ రోజు మొత్తం 100 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ... 1) నా కుమార్తెకు అంగన్వాడి ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నా అల్లుడి ద్వారా పరిచయమైన పాములపాడు మండలం కు చెందిన సాయినూరు దేవకు మార్ కర్నూలుకు వచ్చి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశా దని అలంపూర్ తాలూకా, రాజోళి గ్రామానికి చెందిన పాపిరెడ్డి ఫిర్యాదు చేశారు. 2) నా కుమారుడు ఇబ్బందు లకు గురి చేస్తున్నాడని కర్నూ లు , ఖడక్ పురకు చెందిన భానుబి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమానికి వచ్చిన ఫిర్యాదు లన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితు లకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తామని ఈ సంధ ర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, ఇస్మాయిల్ , మస్తాన్ వలి లు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో
# ఎ ఆర్ సిబ్బంది కొరకు ప్రత్యేక దర్బార్ ఏర్పాటు.

**● పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటాం. ● పోలీస్ శాఖలో క్రమశిక్షణ కలిగి ఉండాలి.. ● బాధ్యతారాహిత్యంపై జీరో టాలరెన్స్...విధుల పట్ల అంకితభావం చూపాలి.. ● స్పెషల్ పార్టీ సిబ్బందికి ఉచితంగా యూనిఫామ్, బూట్లు, క్యాప్ పంపిణీ.. ● జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ .**








పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సాయుధ బలగాల (ఏ ఆర్) పోలీస్ సిబ్బందికి సంబంధించిన ప్రత్యేక దర్బార్‌ను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది తమ వృత్తిపరమైన సమస్యలను ఎస్పీ గారి దృష్టికి తీసుకువచ్చారు.

దర్బార్‌లో పోలీస్ సిబ్బంది ఇంక్రిమెంట్లు, బదిలీలు, సీనియార్టీ, టీఏ బిల్లులు, సాయుధ బలగాల విభాగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై తమ సమస్యలను వివరించారు. వాటన్నింటినీ సానుకూలంగా పరిశీలించి, దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఫీల్డ్ డ్యూటీలో ఉన్న సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణలో మొదటి వరుసలో ఉంటారని, కాబట్టి ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా, కష్టపడి, నిబద్ధతతో పనిచేయాలని స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటి వల్ల ఉద్యోగ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని,డ్యూటీ సమయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై 'జీరో టాలరెన్స్' విధానం అమలులో ఉంటుందని తెలిపారు. తెలిసి చేసే వాటికి క్షమాపణలు ఉండవని, కఠిన చర్యలు తప్పవని,పోలీస్ శాఖకు చెడ్డపేరు తీసుకుని వచ్చేలా ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ముఖ్యంగా ఖైదీల ఎస్కార్ట్ డ్యూటీలలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ ఉద్యోగి తన వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బంది తమ సమస్యలను ప్రత్యేక దర్బార్‌లో మాత్రమే కాకుండా, అవసరమైతే నేరుగా తనను కూడా సంప్రదించి తెలియజేయవచ్చుని, వాటి పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులకు ఉచితంగా యూనిఫామ్, జంగిల్ షూస్, క్యాప్ మొదలగునవి పంపిణీ చేయడం జరిగింది.

పోలీస్ వ్యవస్థ గౌరవాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఖాదర్ భాషా ,ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి , ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు , పరిపాలన విభాగం నుండి వీరన్న ,ఖాదర్ వలి , కవిత ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, విజయ్,సురేష్ , ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీల
# పరిష్కారంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి.



- ఫిర్యాదుదారుల సంతృప్తే అధికారుల పనితీరుకు కొలమానం.
- పిజిఆర్ఎస్ కు 404 ప్రజా దరఖాస్తులు.
- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

**ప్రజల నుంచి అందుతున్న పీజీఆర్ఎస్ అర్జీలను కేవలం ఆన్‌లైన్‌లో నమోదు చేసి ముగించడం కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులతో వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రామునాయక్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు బాధ్యతగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటి వెలుపల పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్లు, క్యూ ఆర్ కోడ్‌లు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. అర్జీదారులు క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ ఫిర్యాదుల పరిష్కారంపై అభిప్రాయం తెలియజేసే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఫీడ్‌బ్యాక్ ప్రశ్నావళిలో అధికారి ప్రవర్తన, మర్యాద, నిబంధనల ప్రకారం వ్యవహరించారా, ఎలాంటి బెదిరింపులు లేదా అవినీతికి పాల్పడలేదా, సరైన సమాచారం, ఎండోర్స్‌మెంట్ ఇచ్చారా, సమస్య పరిష్కారంపై ఎంత మేర సంతృప్తి చెందారనే అంశాలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీలను యాంత్రికంగా క్లోజ్ చేయకుండా బాధితుడి స్థానంలో నిలబడి సానుభూతితో సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారం చేసే క్రమంలో జాప్యం వహించకుండా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లేంత వరకూ ఎదురుచూడకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. రీ-ఓపెన్ అయిన పిటిషన్ల విషయంలో అధికారులు కేవలం నివేదికలు సమర్పించడం కాకుండా, ఫిర్యాదుదారులను నేరుగా పిలిపించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణ, సబ్‌డివిజన్, ఆక్రమణలు వంటి సంక్లిష్ట సమస్యలను విడివిడిగా విశ్లేషించి దశలవారీగా పరిష్కరించాలని తెలిపారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 199 అర్జీల స్వీకరణ**

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 199 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 4, అడంగల్ సవరణలకు సంబంధించినవి 13, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 25, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 50, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 43, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 54, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 10గా ఉన్నాయని కలెక్టర్ వివరించారు.





**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) బనగానపల్లె మండలానికి చెందిన ఎస్.ఎం. బాషా తాను భారత సైన్యంలో సేవలందించినందుకు గాను ప్రభుత్వం 2012లో గులాం అలియాబాద్ గ్రామ పరిధిలోని సర్వే నెం.171/1లో 3.68 సెంట్లు, సర్వే నెం.175/3లో 2.08 సెంట్ల వ్యవసాయ భూమిని కేటాయించిందని తెలిపారు. అప్పటి నుంచి ఆ భూమిని సాగు చేసుకుంటున్నానని, అయితే తన పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రయత్నించగా ఆ భూమి 22-ఎ నిషేధ జాబితాలో ఉన్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. కావున సదరు భూమిని 22-ఎ నిషేధ జాబితా నుంచి తొలగించి, ఎన్ఓసీ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. 2)పాములపాడు మండలం చెల్లిమిల్ల గ్రామానికి చెందిన జె. విజయమ్మ చెల్లిమిల్ల గ్రామ పొలిమేరలోని సర్వే నెం.145/ఎ1లో 1.98 సెంట్ల వ్యవసాయ భూమిని తాము సాగు చేసుకుంటున్నామని తెలిపారు. అయితే తమకు తెలియకుండా ఆ భూమిని ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేశారని పేర్కొంటూ, దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు. 3)రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఖానాల పుల్లయ్య తనకు సర్వే నెం.615/2ఎలో 4 ఎకరాల పట్టా భూమి ఉందని తెలిపారు. అయితే సదరు భూమి ఆన్‌లైన్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదైందని పేర్కొంటూ, ప్రభుత్వ భూముల జాబితా నుంచి తొలగించి పట్టా భూమిగా నమోదు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం

**ఆదోని పట్టణంలోని బీసీ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో కె. అరుణ దేవి**
**పారిశుద్ధ్యం, ఆహార నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి**

ఆదోని (పల్లె వెలుగు): విద్యార్థులకు ప్రభుత్వం హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం







కల్పిస్తున్న వసతి, భోజనం, విద్యా సౌకర్యాలు నాణ్యంగా అందుతున్నాయో లేదో ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) శ్రీమతి కె. అరుణ దేవి సోమవారం ఆదోని పట్టణంలోని ప్రభుత్వ బీసీ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్, ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల హాస్టల్, తదితర వసతి గృహాలను సందర్శించి అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. నాణ్యత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యుత్, పడక గదుల పరిశుభ్రత, విద్యార్థుల హాజరు నమోదు, మెస్ నిర్వహణ, స్టాక్ రిజిస్టర్లు, హాజరు పట్టికలు, ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలు, అవసరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అరుణ దేవి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, హాస్టళ్లలో నివసించే ప్రతి విద్యార్థికి సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం వార్డెన్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. హాస్టళ్లలో ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, వంటశాలలు, భోజనశాలలు, మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత వంటి మౌలిక వసతులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల హాజరు, చదువుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి విద్యార్థికి అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తనిఖీల సందర్భంగా గుర్తించిన చిన్నచిన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత వార్డెన్లు, అధికారులు ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా హాస్టళ్ల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆర్డీవో అరుణ దేవి పేర్కొన్నారు.

## అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాలు చూపాలి: కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా సమస్యల



పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారులు పూర్తిగా సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన పరిష్కారాలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. కేవలం అర్జీని ముగించడం (క్లోజ్ చేయడం) లక్ష్యంగా కాకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సునయన



ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నేరుగా అర్జీలను స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు ప్రతి ఫిర్యాదుపై సత్వరమే స్పందించి సమస్యల నివారణకు కృషి చేయాలన్నారు. అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వాస్తవ పరిస్థితులను నిర్ధారించుకుని గడువు లోపల నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, సమగ్ర వివరాలతో ఉండాలని, ఒకవేళ సమస్య పరిష్కారం సాధ్యం కాని పక్షంలో దానికి గల కారణాలను అర్జీదారుడికి వివరించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో నమోదయ్యే 'రీ-ఓపెన్', 'ఇంప్రాపర్ రెడ్రెసల్' కేసులను పూర్తిగా తగ్గించేలా ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, శివప్రసాద్ రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతుల భూములు లాక్కోవద్దు.. నష్టపరిహారంలో అన్యాయం సహించం: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఏళ్ల తరబడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద రైతుల పొలాలను లాక్కొని వారి జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్రలను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని, రైతులకు తగిన న్యాయం చేయాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా



అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామానికి చెందిన రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరిని కలిసిన కాటసాని, ఏపీఐఐసీ (ఘ్రా××జ) భూసేకరణను వ్యతిరేకిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మీదివేముల గ్రామంలో ఏపీఐఐసీ భూసేకరణ పేరుతో దాదాపు 200 ఎకరాల భూములను సేకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమన్నారు. రైతుల అభిప్రాయాలను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా, అతి తక్కువ నష్టపరిహారంతో భూములను లాక్కోవాలని చూడటం అన్యాయమన్నారు. ఈ భూసేకరణ అమలైతే గ్రామంలో పశు గ్రాసానికి తీవ్ర కొరత ఏర్పడటమే కాకుండా, గ్రామస్తులు తమ నివాస ఇళ్లను కూడా ఖాళీ చేయాల్సిన దుస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని, వారికి తగిన భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ప్రస్తుతం రాష్ట్రంలో 'ఉచిత ఇసుక' పేరుతో అధికార టీడీపీ నాయకులు యథేచ్ఛగా దోపిడీలకు పాల్పడుతున్నారని కాటసాని ఆరోపించారు. రైతులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డితో పాటు మీదివేముల గ్రామ రైతులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి భూముల వ్యవహారంపై సీఆర్డీఏకు ఫిర్యాదుల వెల్లువ.. గ్రీవెన్స్‌లో 35 వినతులు

అమరావతి: రాజధాని అమరావతి భూముల వ్యవహారంలో సీఆర్డీఏకు భారీగా ఫిర్యాదులు అందాయి. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మొత్తం 35 ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ల్యాండ్ పూలింగ్, రిటర్నబుల్ ఫ్లాట్ల కేటాయింపు, సంబంధిత పరిపాలనా అంశాలపై రైతులు పెద్ద సంఖ్యలో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సీఆర్డీఏ అధికారుల వ్యవహార తీరుపై కూడా రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అందిన వినతులను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో నంద్యాల ప్రగతి పథం

**రూ. 211.92 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నంద్యాల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. నంద్యాల పురపాలక సంఘం పరిధిలో ప్రజారోగ్య మరియు పురపాలక సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో అమృత్ 2.0 (అమృత 2.0) పథకం కింద రూ. 211.92 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూఖ్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి లు శంకుస్థాపనలు మరియు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకుస్థాపన చేసిన ముఖ్యమైన ప్రాజెక్టుల వివరాలు: **చిన్న చెరువు పునరుజ్జీవనం:**

పట్టణ పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో చిన్న చెరువు పునరుజ్జీవన పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నంద్యాల పట్టణ రూపురేఖలను మార్చే విధంగా ఈ భారీ ప్రాజెక్టులను నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. నంద్యాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిరంతరం నిధుల కేటాయింపుతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కింద మంజూరైన ఈ నిధులతో నంద్యాల పట్టణంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసేలా మున్సిపల్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించామని తెలిపారు. ఈ భూమిపూజ మరియు శంకుస్థాపన మహోత్సవంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మునియార్ ఖలీల్, ఎమ్మార్వో శ్రీనివాసులు, గుర్రప్ప, కొట్టాల శివ నాగిరెడ్డి , మునగాల విశ్వనాథ్ రెడ్డి, పబ్బతి వేణు , స్వామి నాయక్ , గోవింద నాయుడు, బుగ్గ రాముడు , మిద్దె ఉసేని, చలం బాబు , ఉప్పరి సురేష్ కుమార్ , పల్లె వెంకటసుబ్బయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్టర్ వర్కర్ల యూనియన్ నూతన కమిటీ ఎన్నిక.

☛విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్లకు సబ్ స్టేషన్ ఆపరేటర్స్ సమస్యలు పరిష్కరించండి.

☛కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు పెంచాలి సిఐటియు.







ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని సిఐటియు కార్యాలయంలో విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశము బి షేక్షావలి అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు, విద్యుత్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బేమేష్ చౌదరి, యూనియన్ నాయకులు మాభూ మాట్లాడుతూ విద్యుత్ సబ్టేషన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ అందరికీ కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు 2019 తర్వాత జాయిన్ అయిన ఆపరేటర్స్ కు పాత ఆపరేటర్ మాదిరిగా జీతాలు పెంచాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు, విద్యుత్ సబ్టేషన్ కార్యాలయంలో ఆపరేటర్స్ గా పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం పెంచాలని డబ్ల్యూ, డబ్ల్యూ నుండి ఫీల్డ్ అసిస్టెంట, వెల్లిన వరకు (ఐటీఐ) స్కిల్డ్ వేతనం ఇవ్వాలని. తెలంగాణ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల మాదిరిగా ఏపీ లో సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని ఆ విధంగా మన రాష్ట్రంలో కూడా విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు, కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ అమలు చేయాలని, ప్రమాద బీమా, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని అప్పటివరకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు పెంచాలని తదితర డిమాండ్లపై రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా ఈనెల 30వ తేదీ ఉంటుందని మన కర్నూలు జిల్లా కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి కాంట్రాక్ట్ కార్మికులు కుమార్ పంపపతి తిక్కయ్య సురేష్ మధుసూదన్ మురళి శ్రీనివాసులు మల్లయ్య సాగర్ చిన్నబాబు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు ఆదోని డివిజన్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నూతన డివిజన్ కమిటీ డివిజన్ సెక్రెటరీ షేక్షావలి, జాయింట్ సెక్రెటరీ గా డి రంగస్వామి, డి గాది లింగ, ప్రెసిడెంట్ గా హరీష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా నరసన్న, రామాంజిని, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరి, భాష, విశ్వనాథ్, ట్రెజరీ. వన్నూరప్ప (జాషువా) ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సి నాగరాజు. లక్ష్మీనారాయణ. భాస్కర్. నాగేష్. మల్లప్ప. చంద్ర. బి నాగరాజ్. నూతన కమిటీగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ విప్లవాది వందనాలు.

# జాయింట్ అజమాయిషీ ఈ పంట నమోదు ఖరీఫ్ 2026 ప్రారంభం.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక.. ఈరోజు బీమా, సున్నా వడ్డీ, పంట కొనుగోలు



గడివేముల గ్రామంలో జాయింట్ అజమాయిషీ ఈ పంట నమోదు ఖరీఫ్ 2026 ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకట రమణ, మండల వ్యవసాయ అధికారి జీకే . పవన్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రసాధు నాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ్ రాజు, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. జాయింట్ అజమాయిషీ వ - పంట నమోదు లో విలేజ్ రెవెన్యూ అధికారి, విలేజ్ సర్వేయర్, విలేజ్ అగ్రికల్చర్ సిబ్బంది తదితరులు జాయింట్ గా వెళ్ళి ప్రతి సర్వే నంబర్ కు వెళ్లి వ - పంట యాప్ నందు పంట నమోదు చేయాలి. ఆగస్టు 2026 లోపు పంట నమోదు పూర్తి చేయాలి. అదేవిదంగా వ - పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలైన పంట నష్ట పరిహారం, పంట అందుతాయి. అందుకు రైతులందరూ తప్పకుండా పంట నమోదు చేసుకోవాలి. అలాగే గడివేముల మండలంలో కౌలు చేస్తున్న రైతులు తప్పకుండా కౌలు రైతు కార్డులు గ్రామ రెవెన్యూ అధికారుల నుండి తీసుకోవాలి. అప్పుడే వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందుతాయి. రైతులందరూ పంటలకు బీమా చేయించుకోవాలి ఈ ఖరీఫ్ కాలంలో సాగు చేసిన పంటలకు తప్పకుండా పంట బీమా చేపించుకోవాలి. ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం లో వరి గ్రామం యూనిట్ గా, మొక్కజొన్న, మినుము, కంది, మిరప మండలం యూనిట్ గా, సజ్జ, కొర్ర, ఉల్లి, ఆముదం, జొన్న , జిల్లా యూనిట్ గా ఉన్నదని, వరికి ఎకరాకు 800/-, మొక్కజొన్న కు 660/-, కంది కి 400/- , మినుము మరియు జొన్నకు 190/-, సజ్జ మరియు ఆముదం పంటలకు 160/-, ఉల్లికి 450/- , మిరపకు 2880/- ప్రీమియం చెల్లించి రైతులు పంటల భీమా పథకం లో నమోదు చేసుకోవచ్చునని, అలాగే, వరికి ఆగస్టు 15వ తేదీ వరకు మరియు ఇతర పంటలకు జూలై 31 వరకు గడువు ఉన్నదని తెలిపారు. అలాగే వాతావరణ ఆధారిత భీమా పథకం లో వేరుశనగ, ప్రత్తి మరియు అరటి పంటలు పొందు పరచటం జరిగిందని , వేరుశనగ కు ఎకరాకు 560/-, ప్రత్తి కి 1600/- మరియు అరటికి 2750/- రూపాయలు ప్రీమియం గా చెల్లించి జూలై 31 వ తేదీలోగా రైతులు నమోదు చేసుకోవాలి.

**ఏలినినో నుండి రైతులకు జాగ్రత్తలు**

ఎలినినో కారణంగా వర్షాలు పడటం లేదు. జలాశయాలకు నీళ్లు రావడం లేదు. కావున రైతులు వరి పంటను వేసుకోవద్దని తెలియజేస్తున్నాము. వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ వర్షానికి పండే పంటలైన మినుములు, కంది ,కొర్ర, ఆముదాలు, సజ్జ పంటలను వేసుకోవాలి. వర్షం లేక వాడిపోతున్న పంటలను రక్షించుకోవడానికి పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు/ లీటరు లేదా 1919:19 5 గ్రాములు/ లీటరు ద్రవణాన్ని పిచికారి చేసుకోవాలి. సబ్సిడీ లో మినుము విత్తనాల పంపిణీ:లి ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించడానికి పల్స్ మిషన్లో భాగంగా ప్రభుత్వం సబ్సిడీ బిబిఎన్ నైన్ రకం మినుములు సిద్ధంగా ఉన్నాయి. కావలసిన రైతులు సంప్రదించగలరు.

# నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని నారాయణ కళాశాలలో పుస్తకాల ఫీజుల పేరుతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మోహన్, కార్యదర్శి వెంకటేష్ ఆర్డీఓ మేడంకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఒక విద్యార్థి నారాయణ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న వెంటనే కళాశాలకు హాజరు కాకముందే తప్పనిసరిగా పుస్తకాలు కొనుగోలు చేయాలని చెప్పి పుస్తకాల ఫీజు వసూలు చేశారని తెలిపారు. అనంతరం ఆ విద్యార్థి తల్లిదండ్రుల అనారోగ్య కారణాల వల్ల కళాశాలలో చేరలేకపోయాడని చెప్పారు. ఈ నేపథ్యంలో పుస్తకాల ఫీజును తిరిగి ఇవ్వాలని విద్యార్థి, అతని తల్లిదండ్రులు కోరగా, కళాశాల యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బు తిరిగి ఇవ్వడానికి నిరాకరిస్తోందని విద్యార్థుల బలహీన పరిస్థితిని ఆసరాగా చేసుకుని అన్యాయంగా వసూళ్లు చేయడం సరికాదని, ఈ వ్యవహారంపై అధికారులు వెంటనే విచారణ చేపట్టి నారాయణ విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థికి చెల్లించిన పుస్తకాల ఫీజును వెంటనే తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి....
# వ్యవసాయ అధికారి జి సుమతి.



రుద్రవరం. పల్లె వెలుగు : ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి సుమతి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన ఇప్పటివరకు చాలా తక్కువ వర్షాలు నమోదు జరిగిందని రాబోయే రోజులలో కూడా వర్షపాతం తక్కువగా ఉన్నందువలన రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. కాలువల కింద చెరువుల ద్వారా సాగునీరు అందించడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే మినుము దిగుబడి ఆధారిత భీమా పథకం మరియు పత్తి వేరుశనగ అరటి పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకం వర్తిస్తుందని ఈనెల 31 వరకు గడువు ఉందని రైతులు తప్పకుండా సి ఎస్ సి సెంటర్ లో తమ పేరు నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే రైతులకు 50 శాతం సబ్సిడీలో విబిఎన్ 10 మినుము రకాలు అందుబాటులో ఉన్నాయని వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని ఆమె తెలిపారు.

## పోలీసు ట్రాకర్ (డాగ్ ) జాగీలశీ 'రాఖీ' మృతి.



పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు జిల్లా పోలీసుశాఖలో 2017 నుండి 2026 వరకు సు మారు 9 సంవత్సరాల పాటు కర్నూలు, నంద్యాల జిల్లాల్లో విశేష సేవలందించిన పోలీసు ట్రాకర్ డాగ్ 'రాఖీ' వృద్ధాప్యంతో పాటు అనారోగ్య కారణాల వల్ల ఆదివారం సాయంత్రం కర్నూలు లోని స్పెషల్ బ్రాంచ్ కార్యాల యం సమీపంలోని డాగ్ స్క్వాడ్ కార్యాలయంలో మృతిచెందింది. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం దిన్నేదేవరపాడు సమీపంలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో రాఖీ మృతదే హానికి ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఇతర పోలీసు అధికారులు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. లాబ్రడార్ జాతికి చెందిన మగ ట్రాకర్ డాగ్ అయిన రాఖీ, డాగ్ స్క్వాడ్‌లో పనిచేసిన కాలంలో దొంగతనా లు, హత్య కేసులతో పాటు పలు నేరాల దర్యాప్తులో కీలక పాత్ర పోషించి పోలీసుశాఖకు విశేష సేవలందించింది. పోలీసు ట్రాకర్ డాగ్ రాఖీ కర్నూలు జిల్లాకు వచ్చినప్పటి నుంచి డాగ్ హ్యాం డ్లర్‌గా హెడ్ కానిస్టేబుల్ చంద్రశే ఖర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమో హన్, ఆర్ఐ (అడ్మిన్) జావేద్, ఆర్ఎస్ఐలు, డాగ్ స్క్వాడ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బీవీ మోహన్ రెడ్డి వర్ధంతి

**● ప్రజల గుండెల్లో స్థిర స్థాయి నిలిచిన ఏకైక వ్యక్తి బీవీ, ● గ్రామాల్లో రోడ్లు పంచాయతీ భవనాలు ఏర్పాట్లు చేశారు, ● మాజీ మంత్రి వర్యులు బివి మోహన్ రెడ్డి,**





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 27 కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దివంగత మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి 14వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్,టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి,కనకవీడు రఘుమూర్తి స్వామి లు బీవీ ఘాట్ ను సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీవీ మోహన్ రెడ్డి టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలందించారని ఎన్టీఆర్,చంద్రబాబుతో ప్రత్యేక అనుబంధం కలిగిన ఒకే ఒక వ్యక్తి బీవీకే దక్కుతుందన్నారు. బీవీ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను కొనియాడారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తండ్రి బాటలో ఎమ్మిగనూరు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, బోయ ఎర్రంనాయుడు, బోయరాగప్ప, మల్లికార్జున, వెంకటేష్,చాకలి ఈరన్న తదితరులు పాల్గొన్నారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com